# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 19, ప్రజాజ్యోతి:*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా జితేష్ వి. పాటిల్ కలెక్టర్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లు, ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మరియు వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు

మిగతా 2 లో...

ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 20 | జులై | 2024 ◆ పేజీలు : 7





7 లో..

# గ్యాస్ ఏజెన్సీల... బ్లాక్ దందా...!

పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్

బండ బరువులోనూ అక్రమాలే..

వ్యాపారుల మాయాజాలం..

అక్రమాల మాటున కాసుల వర్షం..

పత్తాలేని పౌరసరఫరాల అధికారులు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ అందిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తూ మండలంలో కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు అక్రమాల పర్వానికి తెర లేపారు. దీంతో ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అందించే వంట ఇంధనం అక్రమార్కులకు కాసులు వర్షం కురిపిస్తుంది. కొందరు వ్యాపారులు సబ్సిడీ గ్యాస్ ను నిబంధనలకు విరుద్ధంగా మినీ సిలిండర్లలో నింపుతూ పెద్ద ఎత్తున దందాను సాగిస్తున్నారు.

◆ మణుగూరు టౌన్, ప్రజాజ్యోతి



# నిర్లక్ష్యమే... నిండా ముంచిందా..?

అధికారుల అలసత్వం.. ప్రభుత్వాల వైఫల్యం

వివక్ష చూపటమే ఇంతటి దారుణానికి కారణమా..?

మరమ్మత్తులు సైతం మరిచారా..?

ఏది ఏమైనా నష్టపోయింది మాత్రం చిన్న ...సన్న కారు రైతులే

*అశ్వారావుపేట, జూలై 19, ప్రజాజ్యోతి:*

భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చటం. అధికారుల నిర్లక్ష్యమో.. ప్రభుత్వాల వైఫల్యమో గాని వెరసి వారి వ్యవహారం అనేకమంది రైతులకు తీవ్రనష్టాన్ని మిగిల్చింది. అంతులేని వరద అనుకోని విధంగా రావడంతో పెదవాగు ప్రాజెక్టు కట్టతెగటం పెను విపత్తుకు దారితీసింది. దీనిపై అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తం అవుతున్న చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెదబాబు ప్రాజెక్ట్ మరమ్మత్తుల విషయంలో అనేకసార్లు పత్రికల్లో కథనాలు వెలువడిన ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు మొండి వైఖరి ప్రదర్శించాయి. ప్రాజెక్టు తెలంగాణ సరిహద్దులో ఉండడం ఆయకట్టు ఆంధ్ర ప్రాంతంలో ఉండడం కూడా ఈ ప్రాజెక్టు పాలిట శాపంగా మారింది. మరమ్మత్తులకు మెయింటినెన్స్ కు

2 లో...

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు..

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2 లో...

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 19, ప్రజాజ్యోతి:**

జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్ని జలమయమయ్యాయి. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని,అత్యవసరమయితే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.రాబోయే రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.భారీ వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు వంకలు,చెరువులు,నదులు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఇతర శాఖలతో సమన్వయం పాటిస్తూ పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ఉదృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్నవారు డయల్ 100నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు. అశ్వరావుపేట నారాయణపురం వద్ద పెద్దవాగు ప్రాజెక్ట్‌నకు భారీగా వరద నీరు చేరి ఒక్కసారిగా ఉధృతి పెరగడంతో అక్కడ వ్యవసాయ పనుల కోసం వెళ్లిన 40 మంది కూలీలు వరద నీటిలో చిక్కుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.హెలికాప్టర్ ద్వారా 26 మందిని మరియు జిల్లా పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిడిఆర్ఎఫ్ బృందం చేత 14 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని తెలిపారు.పెద్దవాగు ప్రాజెక్టు వరద ఉధృతి కారణంగా ముంపుకు గురైన గుమ్మడివల్లి,కొత్తూరు గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్,పీఓ మరియు అశ్వారావుపేట ఎమ్మెల్యే గారు మరియు ఇతర అధికారులతో కలిసికలిసి పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించారు.వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వరదల పట్ల అప్రమతంగా ఉండాలి :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని ప్రాజెక్టుల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రాజెక్టుల వద్ద గేట్లు తెరుచు సమయం ముందుగా క్రింద ఉన్న గ్రామాలకు తెలియజేయాలని ఆదేశించారు. నీరు క్రిందకి వదిలిన వెంటనే తాసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని గ్రామాలకు చాటింపు ద్వారా తెలియజేయాలని, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రతి గ్రామాలలో పునరావాస కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో మరమ్మతులకు గురైన బ్రిడ్జిలు గుర్తించి వాటికి తగిన మరమ్మత్తులను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. వరద సాయంకు కావలసిన పనిముట్లు లైట్లు, మైకులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ సెక్రెటరీకి మైకు మరియు టార్చ్‌లైట్ అందజేస్తామని తెలిపారు. తాసిల్దారులు అందరికీ వరద నష్టం పై ఇచ్చే పరిహారంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉంటూ వరద అనంతరం గ్రామాల్లో కరెంటు మరియు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తక్షణమే పారిశుద్ధ్యం చేపట్టి బ్లీచింగ్ చెయ్యాలని తెలిపారు. వరద బాధితులకు కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు కల్పించాలని తాసిల్దారులను ఆదేశించారు.వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. దీనికిగాను సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు,భద్రాచలం, అశ్వరావుపేట,మరియు చర్ల లో బోట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇద్దరికీ లొకేషన్ మరియు వరద సంబంధించిన సమాచారం పంపే విధంగా తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా తెలిపారు. అధికారులందరూ శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వరద సహాయానికి కావలసిన పరికరాలు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు నివేదిక సమర్పించాలని తెలిపారు.

# నిర్లక్ష్యమే... నిండా ముంచిందా..?

(మొదటి పేజీ తరువాయి...)

నిధులు మీరు ఇవ్వాలంటే మీరు ఇవ్వాలంటూ ఇరు ప్రభుత్వాలు వాదనలతోనే ఈ పరిస్థితి దాపురించిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల అలసత్వమా.. ప్రభుత్వాల వైఫల్యమా..?**

పెదవాగు ప్రాజెక్టు మరమ్మత్తుల విషయంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు స్థానిక రైతులు విన్నవించుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు విషయాన్ని చారవేస్తున్నామని నిధులు వస్తున్నాయని మరమ్మతులు చేపడతామని చెబుతూనే ఉన్నారని రైతులు పేర్కొన్నారు. ఇంతటి విపత్తు జరిగే తీవ్ర



నష్టం వాటిల్లడానికి ప్రధానమైన కారణం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మత్తులు చేయకపోవడమేనని అందుకు కావలసిన నిధులు సేకరించడంలో అధికారుల వైఫల్యం.. కేటాయించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కనబడుతుందని రైతులు తెలుపుతున్నారు.

**నష్టపోయింది మాత్రం చిన్న, సన్నకారు రైతులే**

భారీ వర్షాల వలన ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో రెండు గేట్లు ఎత్తిన అధికారులు మూడో గేటు మొరాయించడంతో అది తెరుచుకునేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయని, అంచనాకు మించి వరదరావడం ...ఇన్ ఫ్లో ఎక్కువగా ఉండి ఔట్ ఫ్లో తక్కువగా ఉండటంతో ఇంతటి విపత్తు సంభవించినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు కింద పంట సాగు చేసుకుంటున్నా రైతులు ఎక్కువగా చిన్న, సన్నకారు రైతులమే ఉన్నామని ఈ విపత్తు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని వారు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పంట నష్టపోయిన రైతులను ఏ విధంగా ఆదుకుంటాయో... ఈ ప్రాజెక్టుపై ఎలా స్పందిస్తాయో చూద్దాం..

# గిరిజన కళాకృతుల స్టాల్ ని సందర్శించిన ఐటిడిఏ పిఓ

**భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి**

ఆదివాసి గిరిజన మహిళలు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా వివిధ కళాకృతులు మరియు పౌష్టికరమైన తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి ఆర్థికంగా బలోపేతం కావడానికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు గిరిజన భవనంలో ట్రైఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ కళాకృతుల స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ కళాకృతులు భద్రాచలానికి వీఐపీలు సందర్శించినప్పుడే ఇవ్వడం జరుగుతుందని, అలా కాకుండా వీరు తయారు చేసిన ప్రతి వస్తువు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మార్కెటింగ్ చేయడం వలన ఈ మహిళలు ఆర్థికంగా బలపడడమే కాక ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు పేరు ప్రతిష్టలు అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తుందని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంలో తయారు చేసిన వస్తువులు మరియు వివిధ గిరిజన తెగలు తయారుచేసిన వస్తువులను సేకరించి తెలంగాణ సెక్రటేరియట్ విఐపిలకు పంపించి వీరి యొక్క సాంప్రదాయాన్ని అందరికీ తెలిసేలా చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వీరు తయారు చేసిన ఇతర



వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ వారు జాగ్రత్తగా పరిశీలించి వాటికి సరియైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, మునుముందు ఇంకా వేరే రకమైన వస్తువులు తయారు చేయడానికి వీరికి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలు మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఈ సంస్థ వారు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం అవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడానికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జనరల్ డేవిడ్ రాజ్, ట్రై ఫీడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ శంక, విశ్వ సురేష్‌బాబు, డిఎం జిసిసి దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి



**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, అందుకే రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం రైతు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ నియోజకవర్గంలోని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక లాంటివాడని, రైతు పంట పండించకపోతే ఎంత ఆస్తి ఉన్నా లాభం లేదన్నారు. మనందరరికి అన్నం పెట్టే రైతు కష్టాలలో ఉండకూడదని, రైతు కన్నీరు పెట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేయడం గర్వకారణమన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కౌలు రైతులు, రైతు కూలీలకు సాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పుతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయిన కానీ, సొంతంగా నిధులు సమకూర్చి రైతు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ. లక్ష రుణమాఫీ ప్రకటించి నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 8 నెలలు అయినప్పటికీ ఇచ్చిన మాటకు రూ. 2 లక్షల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీటీసీలు నల్ల మోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత, నాగయ్య, షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఇమ్మడి రామనాథం, కొమ్మినేని శ్రీను, విట్ట శ్రీను, మాలోత్ బావ్ సింగ్, గుగులోతు చింటూ, అజ్మీర రాందాస్, కోలా వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీ నర్సు, దేరంగుల తిరపయ్య, బద్దల శేఖర్, దుద్దుకూరి నాగేశ్వరరావు, జలగం శ్రీను, దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మడత

**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**



పట్టణ, మండల పరిధిలో పలువురిని శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. 8వ వార్డుకు చెందిన బోగ సారయ్య అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి తిరిగి రావడంతో వారి స్వగృహానికి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సువర్ణపాక శోభన్‌బాబుకు ఇటీవల గుండెపోటు రావడంతో స్టంట్ వేసుకొని ముకుందాపురం వారి స్వగృహానికి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డు నాయకులు, ఏక్తా హౌస్ టీమ్ సభ్యుడు స్వామి నాయక్ కుమారుడికి గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ అయి కాలు విరగడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఇల్లందుల నాగేశ్వరరావు, చీకుర్తి కుమార్, ఏక్తా హౌస్ టీమ్ సభ్యులు బాణాల శ్రీనివాస్, మామిడి శివ, మున్నాఫ్, రాజేష్, పెద్దినేని హరినాథ్, శేఖర్, పాలడుగు రాజశేఖర్, జేమ్స్ విక్కీ, సదా, గోపి, విన్ను, సాజిద్, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించిన ఎస్పీ





**పరిసర లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్**

**కొత్తగూడెం, జులై 19, ప్రజాజ్యోతి**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని రిజర్వాయర్ లోకి భారీగా వరదనీరు చేరుతుండడంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులను ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో,స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.రాబోయేరెండురోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనిసూచించారు.కిన్నెరసానినదిగేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని తెలియజేసారు.అనంతరం రాజాపురం,యానాంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ ను సందర్శించారు.

# గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు

**ప్రమాద రహిత సంస్థగా సింగరేణి..**

**కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుంటాం..**

**సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్..**

**కొత్తగూడెం, జులై 19, ప్రజాజ్యోతి:**




గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామనిసింగరేణి సంస్థ చైర్మన్,ఎండి ఎన్.బలరామ్ ప్రకటించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం జరిగిన 48వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల ప్రతినిధులు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, సింగరేణి అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ వి. సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఛైర్మన్ మరియు ఎండి శ్రీ బలరామ్ మాట్లాడుతు సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైన వని, ప్రాణనష్టం జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని.. అదే సమయంలో ప్రతి ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యం ముఖ్యమన్న విషయాన్నిగ్రహించాలనిసూచించారు.ఉదయంనుంచిసాయంత్రంవరకునిరంతరాయంగా జరిగిన ఈ సమావేశంలో గనుల్లో రక్షణ పెంపుదలకు కార్మిక సంఘాలు అనేక సూచనలు చేశాయి, నాణ్యమైన హెల్మెట్లు బూట్లు సరఫరా చేయాలని, వైద్య సేవలు పెంపుదల, క్యాంటీన్లలో మెరుగైన సౌకర్యాలు, కొత్త యంత్రాల కొనుగోలు, ఆధునీకరణ, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అనేక అంశాలపై గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఇతర నాయకులు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మై సేఫ్టీ రీజియన్ 2 ఎన్.నాగేశ్వరరావు,ఇతరడి.జి.ఎం.యస్. అధికారులుసింగరేణివ్యాప్తంగారక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొన్ని సూచనలు చేశారు. అనంతరం సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈఅండ్ఎం) ఎన్వికేశ్రీనివాస్ (ఆపరేషన్స్అండ్పర్సనల్), జివెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ప్రాజెక్ట్స్)రక్షణచర్యలపైప్రసంగించారు.సమావేశంలో ముందుగా ఇటీవల పలు ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికులకు సంతాపంప్రకటించారు.కార్యక్రమానికిడీజీఎం సేఫ్టీ జ్ఞానసుందరంస్వాగతంపలకగా,జనరల్ మేనేజర్ సేఫ్ట గురవయ్యరక్షణ నివేదికను సమర్పించారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ జి. దేవేందర్, జి.యం. (.సి.పి.పి) జక్కం రమేష్,జి.యం. (పి&పి) సాయిబాబా ఇంకా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, అన్నిఏరియాలనుంచిగుర్తింపు,ప్రాతినిధ్యసంఘాల నాయకులు, డీ.జీ.ఎం.యస్ అధికారులు పాల్గొన్నారు.


## గోదావరికి

# పోటెత్తుతున్న వరద నీరు..

**– 27 అడుగులకి చేరుకున్న గోదావరి నీటి మట్టం**

**– మరో 6 అడుగులు పెరిగే అవకాశం**





**భద్రాచలం, జులై 19, ప్రజా జ్యోతి**

తెలంగాణాతో పాటు ఎగువ ప్రాంతంలో ఉన్న సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్ గడ్,మహారాష్ట్రలో కురుస్తున్న భారీవర్షాలకారణంగాఏజెన్సీగ్రామాల్లోని వాగులు పొంగి గోదావరిలోకి భారీగా వర్షపు నీరు చేరుతుండటంతో క్రమంగా పెరుగుతున్న గోదావరి నీటి మట్టం...ఇప్పటికే భారీ వరదల కారణంగా అనేక చోట్ల రవాణాకి తీవ్ర అంతరాయంకాగా,పలుగ్రామాల్లో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా..ముంచుకొస్తున్న ప్రళయాన్ని అంచన వేస్తు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమతం చేస్తున్న అధికారులు..

# ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్**



**ములకలపల్లి, జూలై 19, ప్రజాజ్యోతి:**

ఈ నెల 22న మండల కేంద్రంలో జరిగే ఏఐటీయూసీ ములకలపల్లి మండల రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్ పిలుపునిచ్చారు. మండలంలోని చౌట్టిగూడెం, కంపగూడెం, రంగాపురం, మూకమామిడి, జగన్నాధపురం, గంగారం, తదితర గ్రామాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనకార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, వివోఏ, హమాలీ కార్మికులను కలిసి, మండల మహాసభల కరపత్రాలను అందజేశారు. కార్మికులందరు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం, నిరంతరం కార్మికుల హక్కులకై పోరాటాలు చేసేది ఏఐటియుసి అని అన్నారు. ఏదైనా పోరాటాలతోనే సాధించుకోవాలన్నారు. కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలో జరిగే ములకలపల్లి మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి వర్మా అజిత్, మండలకో ఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, గద్దలమహేష్, కొరసాపొట్టి, హమాలీ నాయకులు బిల్డింగ్ వర్కర్స్ నాయకులు చల్లమడ వెంకట సుబ్బారెడ్డి, కొరస వెంకటేష్, బత్తుల సంజీవరావు, కనకం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడినిగా భూక్యా రవి రాథోడ్

**టేకులపల్లి, జులై 19, ప్రజాజ్యోతి:**



సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షు లుగామండలంలోని కొత్తతండా గ్రామానికి చెందిన భూక్యా రవి రాథోడ్‌ను సేవాలాల్ సేనప్రజా శికకమిటీచైర్మన్,త్రిసభ్యకమిటీ సభ్యులు ధరవత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ నియమించారు. ఈ సందర్భంగా రవి రాథోడ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని పేర్కొన్నారు. లంబాడా జాతి బిడ్డలు ఇంకా సాదించాల్సింది చాలా ఉందని, ప్రతి ఒక బంజారా బిడ్డలు మన హక్కుల కోసం ఒక సైనికుడిగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన లంబాడి బిడ్డల మోసం చేయాలని చూస్తే సాహించేది లేదని హెచ్చరించారు. జీఓ నెంబర్ 03 ను తిరిగి అమలు చేయాలని, పెసా, 1/70 యాక్ట్ లను ఒకటి ఇబ్బందిగా అమలు చేయాలని కోరారు. బంజారా బిడ్డలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, జులై 19 ప్రజాజ్యోతి:**

మణుగూరు మండల కేంద్రం లోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పినపాక మండలం కి చెందిన 9 మందికి సుమారు 2,50,000 రూపాయల విలువగల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన కళాశాల అధ్యాపకులు మిరియాల సాంబమూర్తి..

### ఘనంగా సన్మానించిన కళాశాల సిబ్బంది..



*బూర్గంపాడు, జూలై 19, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మిరియాల సాంబమూర్తి జంతుశాస్త్రంలో చేసిన పరిశోధనలకు ఉత్తరప్రదేశ్ లోని మోనాడ్ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందజేస్తూ డాక్టరేట్ ప్రకటించింది. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆయన డా. కపిల్ కుమార్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో "ఎగ్జామినింగ్ ద రోల్ ఆఫ్ ప్రిడేటర్స్ ఇన్ స్ప్రెడింగ్ పేరాసైట్స్ అండ్ వైల్డ్ లైఫ్ డిసీజెస్ "అనే అంశంపై పరిశోధనలు చేసి పరిశోధనా పత్రం సమర్పించగా మోనాడ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించింది. గతంలో కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విద్యా బోధన చేసి, ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరులో జంతుశాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులలో ఎదగడానికి కృషిచేశారు. గౌరవ డాక్టరేట్ సాధించిన డాక్టర్ మిరియాల సాంబమూర్తిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు స్టాఫ్ క్లబ్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ... పిహెచ్డి సాధించడానికి సాంబమూర్తి చేసిన కృషిని అభినందించారు. భవిష్యత్తులో అత్యున్నతమైన స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జూపూడి అనిల్ కుమార్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్ బాబు, జి.రామ్ తిరుపతి, డాక్టర్ పి.భాస్కరరావు, నాగిరెడ్డి, అశోక్, శిరీష, జబ్బర్ సతీష్, నవీన బోధనేతర సిబ్బంది తలక్ ఆరా, ఎన్ రమేష్, దిలావర్ హుస్సేన్, నరసింహారావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మమ్ములను ఉద్యోగులుగా గుర్తించాలి : ఐకెపి వివోఏలు



*ఆళ్ళపల్లి, జులై 19, ప్రజాజ్యోతి;*

ఐకెపి వివోఏ ఉద్యోగులుగా గుర్తించాలని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును.ఐకేపి వీఓఏ లు కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వీవోఏ సంఘం మండలద్యక్షుడు దొడ్డి రాము, ఉపాద్యక్షులు తాళ్ళపల్లి వెంకట నారాయణ మాట్లాడుతూ..గ్రేడింగ్ తో సంబంధం లేకుండా కనీస వేతనం 26 వేల రూపాయలు సెర్ప్ నుంచి ఇవ్వాలని అలాగే,జీవో నెంబరు 58 ని సవరించి 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే,ఒకే రకమైన యూనిఫామ్ ను ప్రభుత్వం అందించాలన్నారు ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో వివోఏ సంఘం మండల కార్యధర్శి వనపర్తి జయశ్రీ.పాయంనాగేశ్వరావు వగలబోయిన కళ్యాణ్ బొమ్మెర రామ నరసయ్య, రమణ .రాజశేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు... ఆదుకుంటాం

### వరద బాధితులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే జారె





*అశ్వారావుపేట, జూలై 19, ప్రజాజ్యోతి:*

భారీ వర్షాలు మిగిల్చిన విషాదం అంతా ఇంతా కాదని ప్రజలు, రైతులెవ్వరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ భరోసా కల్పించారు. శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అక్కడ ప్రజలతో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు తీవ్ర విషాదన్ని మిగిల్చాయని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. పెద్దవాగు ప్రాజెక్టుకు అనుకోని విధంగా వరద ముంచదనంతో ఇబ్బంది తలెత్తిందన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వాగులు ,వంకల వరద ఉధృతిని పరిశీలించిన ఎస్సై రాణా ప్రతాప్





*జూలూరుపాడు, జులై 19, ప్రజాజ్యోతి:*

మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణసమయంలో జాగ్రత్త వహించాలని ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బేతలపాడు నర్సిపురం మధ్యలో గల తుమ్మల వాగు వరద ఉధృతిని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ



*జూలూరుపాడు, జులై 19 ప్రజాజ్యోతి*

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన నవోదయ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల అయిందని. జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 2024–25 సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ కోసం జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తక్కువ సమయంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, జూలై 18 నుండి తరగతులు ప్రారంభం అవుతాయని, ఈ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9441700094, 9440296832 సంప్రదించాలని పేర్కొన్నారు.

## సింగరేణి యాజమాన్యం దోమల నివారణకు చర్యలు చేపట్టాలి..

### టీబీజీకేఎస్ బ్రాంచ్ అధ్యక్షులు నాగేల్లి

*మణుగూరు రూరల్, జులై 19, ప్రజాజ్యోతి:*

బొగ్గు ఆధారిత పరిశ్రమలు హేవి వాటర్ ప్లాంట్ , కె.టి.పి యస్, బిటి.పి.యస్, బిపియల్ లాంటి తదితర పరిశ్రమల కార్మికుల కాలనీ ఏరియాలలో వారి యాజమాన్యాలు పారిశుధ్యం పై మెరుగైన చర్యలు చేపడుతుంటే స్వేదం చిందించి ప్రాణాలకు తెగించి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణి కార్మిక వాడల పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి ఆరోపించారు . పీవి కాలనీ, బొంబాయి కాలనీ ఏరియాలలో ఎక్కడపడితే అక్కడ అవులు, కుక్కలు, పందులు, గాడిదలు స్వైర విహారం చేస్తున్నాయని క్వార్టర్ల చుట్టూ పిచ్చి మొక్కలు మురిగి గుంటల తో విపరీతమైన దోమలు వృద్ధి చెందుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని అయన తెలిపారు ఏరియా లోనీ గనులు, డిపార్ట్ మెంట్ లలో కూడా పారిశుద్ధ్యం లోపించి కార్మికులు వైరల్ ఫీవర్లకు గురి అవుతున్నారని తెలిపారు. శానిటరీ పనులు చేపట్టవలసిన సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిసారించక పోవడం వల్ల కార్మిక వారి కుటుంబ సభ్యులు రోగాల బారిన పడవలసి వస్తుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. దోమలువల్ల వైరల్ ఫీవర్ కేసులు ఏరియాలో రోజు రోజు కూ పెరిగిపోతున్నాయని తెలిపారు . సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ఏరియా లోనీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించవలసిన అధికారులు నేటి వరకు అధికారికంగా ఎలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహించక పోవడం వల్ల కాలనీ ఏరియాలతో పాటు గనుల పై పారిశుధ్య పనులు లోపించి రోగాల బారిన పడుతున్నారని ఆ పరివాసం కార్మికులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పైనే కాకుండా సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పై పడుతుందని తద్వారా సంస్థ కు నష్టం తో పాటు ప్రాణ నష్టం జరిగే అవకాశం లేకపోలేదని అయన తెలియ చేశారు... ఇకనైన సంబంధిత అధికారులు దృష్టిసారించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై సమీక్ష సమావేశాలు నిర్వహించి గనులు డిపార్ట్ మెంట్ లతో పాటు కాలనీ ఏరియాలో శానిటరీ పనులు వేగవంతంగా చేపట్టాలని గనులు డిపార్ట్ మెంట్ లతో పాటు కాలనీ ఏరియాలో శానిటరీ ఇన్ స్పెక్టర్ కలియతిరిగి అవసరమైన చర్యలు చేపట్టే విదంగా యాజమాన్యం చొరవ చూపాలని అయన డిమాండ్ చేశారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంపీడీవో

*టేకులపల్లి, జూలై 19, ప్రజాజ్యోతి:*

మండలంలోని పలు పాఠశాలలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ రావు సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. స్కూలు పరిసరాలు, మరుగుదొడ్ల సౌకర్యాలను విద్యార్థులు, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్, రమాదేవి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



# గిరిజన హస్త కళల ఉత్పత్తుల స్టాళ్లను ప్రారంభించిన భద్రాచలం - పినపాక శాసన సభ్యులు





**భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి**

ఆదివాసి గిరిజన మహిళలు స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వివిధ రకాల అటవీ ఉత్పత్తులతో పాటు చేనేత ఉత్పత్తులు, పౌష్టికరమైన ఆహార పదార్థాలు, దళారీల బారిన పడి మోస పోకుండా ట్రైఫ్డ్ సంస్థ ద్వారా వాటిమన్ని కను గుర్తించి, వారికి సరైన ధర నిర్ణయించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం నాడు గిరిజన భవనంలో రీజినల్ మేనేజర్ ట్రైఫేడ్ ఏపీ మరియు టీజీ ఐటిడిఏ వారి ఆధ్వర్యంలో గిరిజనుల హస్తకళల ఉత్పత్తులు, విడివికే ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తుల ప్రదర్శన మేళను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా కొంతమంది మహిళలు సొసైటీగా ఏర్పడి గిరిజనులకు మరియు ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులను సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడంతో వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నందున, ట్రైపేడ్ సంస్థవారు ఆ వస్తువులను గుర్తించి ఇతర రాష్ట్రాల్లో కూడా వారికి ప్రదర్శన రూపంలో అవకాశం కల్పించి, జీవనోపాధి పొందేలా చూడాలని అన్నారు. ట్రైఫీడ్ సంస్థవారు ఇప్పుడు వారు తయారు చేసిన వస్తువుల్ని కాక కొత్త కొత్త వివిధ రకాల ఉత్పత్తులతో పాటు వేరే వాటిలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని అన్నారు. శిక్షణ తీసుకున్న ఆదివాసి గిరిజన మహిళలు ట్రైఫీడ్ సంస్థ వారు ఇచ్చే సలహాలు ,సూచనలను తప్పనిసరిగా పాటించి మీరు తయారు చేసే వస్తువులు నేరుగా వారికే అందజేయాలని, దళారీల బారిన పడకుండా సొంతంగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన మహిళలకు సూచించారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలు తయారు చేసే ప్రతి వస్తువు నాణ్యతతో కూడినదని, ఎటువంటి కల్తీ లేని వస్తువులని తినుబండరాలకు సంబంధించి ప్రతీది నాణ్యతతో కూడుకున్నదని, అటువంటి వస్తువులకు వారికి గిట్టుబాటు అయ్యేలా ధరను నిర్ణయించి కొనుగోలు చేయాలని, ఎందుకంటే ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసి మహిళల జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తారని అన్నారు. అందుకు మహిళలు మీ యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకొని తయారుచేసిన వస్తువులు మంచి మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని, ట్రీఫీడ్ సంస్థ వారు వారు తయారు చేసిన వస్తువులు బాగా పరిశీలించి నమూనాలు సేకరించి మద్దతు ధర ప్రకటించి వారి జీవనోపాధికి సహకరించాలని అన్నారు. అనంతరం ట్రిఫీడ్ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ సంకె మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలకు చేయూతనందించి వారికి వివిధ చేనేత అటవీ ఉత్పత్తులు మరియు ఇతర ఉత్పత్తులలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి కృషి చేయడానికి పీఎం జన్మన్ పథకము ద్వారా ఈ యొక్క కార్యక్రమాన్ని 2019 -20 సంవత్సరంలో 27 రాష్ట్రాల్లో ప్రారంభించామని, ఈ పథకం ముఖ్యంగా ఆదివాసి గిరిజన మహిళల కోసమే ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వడానికి ప్రధాన వందన కేంద్ర వికాసం ద్వారా వివిధ రాష్ట్రాల్లోని వివిధ ఆదివాసి తెగలకు శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసే వస్తువులకు నాణ్యతతో కూడుకున్నవి గుర్తించి వాటిని మార్కెటింగ్ చేయడానికి సహకరిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో 6000 గిరిజనుల కుటుంబాలలోని ఆదివాసి గిరిజన మహిళలు కొండరెడ్లు, చెంచులు, తోటి ,కొలం తెగల కొరకు రెండు కోట్ల 55 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, అలాగే పివిటిజీలకు 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఆదివాసి మహిళలకు వివిధ వృత్తులలో ప్రత్యేకమైన రిసోర్స్ పర్సన్ ల ద్వారా శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసిన వస్తువులకు రేటు నిర్ణయించి వాటిని కొనుగోలు చేస్తామని, అలాగే ఇతర రాష్ట్రాలలో ప్రత్యేకమైన దినాలలో సొంత ఖర్చుల మీద వీరిని విరు తయారు చేసిన వస్తువులను ఢిల్లీ, కలకత్తా, రాంచీ, పాండిచ్చేరి, బెంగుళూరు రాష్ట్రాలలో ప్రదర్శనకు తీసుకొని వెళ్లి వస్తువులు అమ్ముకునేలా అవకాశాలు కల్పిస్తామని అన్నారు. విరు తయారు చేసే వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని, కొత్త ఉత్పత్తులకు సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేస్తామని అందుకు భారత ప్రభుత్వం ,తెలంగాణ ప్రభుత్వము ,ఐటీడీఏ సహకారంతో వివిధ వస్తువుల తయారీ మరియు ప్యాకింగ్ సపోర్టు, మార్కెటింగ్ సపోర్టు చేసి ఆర్థిక స్వాలంబన దిశగా గిరిజన మహిళలకు చేయూతనందిస్తామని, వీరు తయారు చేసిన వస్తువులను వారికి గిట్టుబాటు అయ్యేలా రేటు నిర్ణయించి 120 షోరూమ్లలో అమ్మకాలు జరిగేలా చూస్తామని, అంతర్జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్లు కూడా ఏర్పాటు చేయిస్తామని ఆయన అన్నారు. అనంతరం గిరిజన మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, డిఎంజిసిసి దావీద్, ట్రీఫీడ్ సంస్థ అకౌంటెంట్ నర్సింలు, అడ్మినిస్ట్రేషన్ అధికారి రాంబాబు, ఉద్యానవన అధికారి అశోక్, ఏ సి ఎం ఓ రమణయ్య, అకౌంటెంట్ కరీం, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ట్రైఫీడ్ సంస్థ సిబ్బంది, ఐటీడీఏ సిబ్బంది వివిధ వృత్తుల స్టాళ్ల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అప్పల దాసు బాబు


**భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి;**



భద్రాచల పట్టణంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు అప్పన దాసు బాబు ఉపాధి అవకాశం జీవనాధారం కై హైదరాబాద్ నగరంలో కూలి పని చేయించుకొని డబ్బులు ఇయ్యకుండా తిండి పెట్టకుండా మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్న దళారుల నుండి తప్పించుకోని హైదరాబాదు నుండి మల్కనగిరి చతిస్గడ్ వెళ్లేందుకు నడుచుకుంటూ భద్రాచలం వచ్చి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న వలస కూలీలకు నేనున్నానంటూ మనోధైర్యాన్నిచ్చి ఆకలి తీర్చి, తిరిగి తమ సొంత ఊరికి వెళ్లేందుకు ఆర్థిక సహకారం చేసిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు అప్పన దాసు బాబు సేవ ను మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ప్రజా సేవలో పేదల సేవలు కలిసి రావాలని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి నిరంతరం పేదల పక్షపాతంగా పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని అన్నారు. అప్పన దాసు బాబు,ఎస్ కే బాబర్, చతిస్గడ్ వలస కూలీలు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో పోస్టులకు దరఖాస్తు చేసుకున్న జాబితా విడుదల

**కొత్తగూడెం, జులై 19, ప్రజాజ్యోతి:**



జిల్లా వైద్య కళాశాలలో నోటిఫికేషన్ ఇవ్వబడిన 155 పోస్టులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల లిస్ట్ ను ప్రాథమికం గా ఆన్లైన్ చేసి జిల్లా అధికారిక వెబ్సైట్ http: //kotha gudem. telangana. gov. in లో పొందుపరిచినట్లుగా జిల్లా ఉపాధి కల్పన అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేశారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అట్టి లిస్టును చూసుకొని వారి అర్హత మరి యు మార్కుల విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే (15) రోజుల్లోగా అనగా 05.08.2024 లోగా వారి యొక్క అభ్యంతరాలను జిల్లా ఉపాధి కల్పనా అధికారి వారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా తగిన ఆధారాలతో అభ్యంతరాలు తెలుపగలరని తెలియజేసారు. సంబంధిత రంగం లోని క్వాలిఫికేషన్ , అనుభవం తదితర పత్రాలను ఒకసారి సరిచూసుకుని (15) రోజుల లోగా అన్ని అభ్యంతరాలను నివృత్తి చేసి సర్టిఫికెట్లు వెరిఫై చేసిన పిదప ఫైనల్ మెరిట్ లిస్టును తయారు చేస్తామని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ వెంటనే చెల్లించాలి



**మణుగూరు టౌన్, జులై 19, ప్రజాజ్యోతి;**

మణుగూరు మున్సిపాలిటీ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజేందర్ మున్సిపల్ అధికారులను కోరారు. శుక్రవారం మున్సిపల్ అధికారులకు పలు డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్స్, వాటర్ సప్లై వర్కర్స్, ఎలక్ట్రిషియన్, రికార్డ్ అసిస్టెంట్స్, సానిటరీ జవాన్స్, డ్రైవర్స్, అటెండర్స్ గా మొత్తం 56 మంది విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వీరంతా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పి ఆర్ సి నివేదిక ప్రకారం 2021 జూన్ నుండి జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించవలసి ఉండగా 2023 మే నుండి చెల్లిస్తున్నారని అన్నారు. సుమారు 2 సంవత్సరాల ఏరియర్స్ వివిధ కేటగిరీల కార్మికులకు ఒక్కొక్కరికి సుమారుగా 80 వేల నుండి లక్ష రూపాయలు వరకు చెల్లించాలన్నారు. కార్మికుల ఏరియర్స్ చెల్లిస్తే ఆర్థికంగా వారికి కొంత వెసులుబాటు అవుతుందన్నారు. అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించవలసి ఉందన్నారు. అదేవిధంగా రెయిన్ కోట్లు, యూనిఫామ్, చెప్పులు, మాస్కులు, గ్లౌజులు, బెల్లం తదితర రక్షణ పరికరాలను కూడా తక్షణమే అందించవలసి ఉన్నది అన్నారు. ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రక్షణ పరికరాలు అన్ని అందించాలని మున్సిపల్ అధికారులను కోరారు. పై సమస్యలను ఆగస్టు 3 లోపు పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 3 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐ ఎఫ్ టి యు మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. వెంకటేశ్వర్లు, పి.లక్ష్మీనారాయణ నాయకులు పి. నరసింహారావు, సిహెచ్.నరసింహారావు, పి. రవి పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**టేకులపల్లి, జూలై 19, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను పంపించినట్లు తహసిల్దార్ నాగ భవాని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లో గల రైతు వేదికనందు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సమయానికి హాజరు కావాలని కోరారు.

## చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం అందజేసే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక వైసిఓఏ క్లబ్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు లబ్ది చేకూరే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తూ అందరి మన్ననలు పొందతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పి ఎన్. చంద్రభాను, తహసీల్దార్ కోట రవికుమార్, సీఐ బత్తుల సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్కులు అందజేత

**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**

మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కడకంచి పద్మల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**

భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. శుక్రవారం పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వర్షాలు విపరీతంగా పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల పాత ఇల్లులు, మట్టి గోడలు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు విపరీతంగా పడటంతో వాగులు, వంకలు, చెరువులు నిండడం జరుగుతుందని, దింతో ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు పొంగే వాగులు దాటవద్దని, పశువుల కాపరులు, రైతులు, వ్యాపారస్తులు, చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. వరదలు పారుతున్నప్పుడు చెప్ట, మోరీలు ఎవరు దాటవద్దని, టూవీలర్ తో సాహసాలు చేయవద్దన్నారు. పిడుగులు పడే క్రమంలో ఎవరు చెట్ల క్రింద ఉండవద్దని, వర్షం పడే సమయంలో కరెంటు స్తంభాలు తాకవద్దని సూచించారు. ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్లే మార్గంలో నామాలపాడు టు బయ్యారం మధ్యలో బయ్యారం చెరువు ద్వారా అలుగు పడితే చెప్ట (కల్వర్టు) మీద వరద ప్రవహిస్తూ ఉంటుందన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ముందస్తుగా అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా అవసరమైతే ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్ళు వాహనాలను ట్రాఫిక్ మళ్ళించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, యంపిడిఓ ధన్ సింగ్, సీఐ బత్తుల సత్యనారాయణ, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యం





**ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:**

ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం 75వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చెరువు కట్ట వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, చెట్లను విరివిరిగా పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. ప్రతి ఇంటికి మొక్కలు అందించేందుకు అధికారులు ఏర్పాటు చేశారని, ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలన్నారు. గతంలో చేపట్టిన హరితర కార్యక్రమంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి రాష్ట్రస్థాయిలో ఉత్త మున్సిపాలిటీగా అవార్డు అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా మున్సిపల్ పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురికి మొక్కలను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపా టి వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డిఈ నవీన్, మేనేజర్ అంకు షావలి, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈ కుమార్ స్వామి, శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు వాంకుడోత్ తారా, వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, ఎలమందల వీణ, తోట లలిత శారద, రేళ్ళ నాగలక్ష్మి, సిలివేరి అనిత, కడకంచి పద్మ, సంధ బిందు, చీమల సుజాత, గిన్నారపు రజిత, పాబోలు స్వాతి, పత్తి స్వప్న, మొగలి లక్ష్మి, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతిపల్లెకు పక్కా రహదారుల నిర్మాణానికి కృషి

### ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం

### కనీస మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, జూలై 19, ప్రజాజ్యోతి;**

మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించి, గ్రామీణులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నానని, కొద్ది రోజుల్లోనే రహదారుల సమస్య లేని గ్రామాలు ఆవిష్కృతం అవుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల గ్రామ శివారులో రూ.3.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణం, లోతు వాగు–మాదిగపోలు గ్రామాల మధ్య రూ.12.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న చప్టా నిర్మాణానికి, రూ.25.00లక్షల వ్యంతో నిర్మించనున్న పెద్దతండా– మన్యతాండా కాజ్ వే నిర్మాణానికి అదేవిధంగా హేమచంద్రాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.13.50లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్సు ల్యాబ్ భవనానికి శుక్రవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా కూనంనేని శంకుస్థాపనలు చేశారు.

శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇప్పటికే ఎన్ఆర్ఈజిఎస్, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ పథకాలు, వివిధ గ్రాంట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంగంతా జరుతుతున్నాయని, త్వరలోనే గెలుపు ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్రాభిరుద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పిపిసియస్ డైరెక్టర్, సీపీఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస రావు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎమ్.వసంత, జగన్మోహన్ రావు, ధర్మరాజు, బోయిన విజయకుమార్, గోవిందు, కుంజా రాంబాబు, ఏఈ మోహన్, డీఈ రామకృష్ణ, ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపిడివో చలపతిరావు, తహసీల్దార్ కే ఆర్ కే ప్రసాద్, ఎమ్ఈవో జుంకిలాల్, ఏఈ రఘురాం, హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక నాయకులు దీటి లక్ష్మీపతి, ఉపేందర్, అర్జున్ రావు, గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి...

### పాల్వంచ సీఐ వినయ్ కుమార్



**బూర్గంపాడు, జులై 19, ప్రజాజ్యోతి;**

విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ కోరారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలను శుక్రవారం స్థానిక ఎస్సై రాజేష్ తో కలిసి పర్యటించారు ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీ లోని ప్రజలతో ఆయన మాట్లాడుతూ...ఎడతెరిపిలేని వర్షాల పడుతున్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అలాగే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగిన ప్రమాదాన్నిగుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని అనవసరంగా వచ్చి ప్రమాదాల బారిన పడ వద్దని,చాపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రైతులు, కూలీలు కూడా పొలం పనులకు వెళ్ళినప్పుడు వాగులు వంకలు దాటి వెళ్లవద్దని రైతులు తమ పశువులను ఇంటివద్దనే ఉంచుకోవాలని కోరారు . వరదలు వచ్చిన అధైర్య పడద్దని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల బ్లాక్ దందా...



**పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్**

**బండ బరువులోనూ అక్రమాలే..**

**వ్యాపారుల మాయాజాలం..**

**అక్రమాల మాటున కాసుల వర్షం**

**పత్తాలేని పౌరసరఫరాల అధికారులు..**

మణుగూరు టౌన్, జులై 19, ప్రజాజ్యోతి:

డీలర్ల కనుసనల్లోనే అక్రమ రీఫిలింగ్ వ్యాపారం జోరుగా సాగుతుంది. సబ్సిడీ సిలిండర్లను బ్లాక్ లో కొనుగోలు చేసి అందులోని ఇంధనాన్ని మినీ సిలిండర్ లో నింపి అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. రీ ఫీలింగ్ ద్వారా ఒక్కో సబ్సిడీ గ్యాస్ బండపై రూ. 1000 నుండి 1500 రూపాయల వరకు సంపాదిస్తున్నారు. మినీ సిలిండర్ సైజును బట్టి డబ్బులు గుంజుతున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డువేసే అధికారులు కరువయ్యారు. మండల కేంద్రంలో డొమెస్టిక్ సిలిండర్ దందా మూడుపూరు ఆరకాయల చందంగా తయారయింది. ఇటు సివిల్ సప్లై, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వ్యాపారులతో మిలాఖత్ అయ్యారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే డీలర్ల డొమెస్టిక్ గ్యాస్ దందా మండలంలో జోరుగా సాగుతున్నట్లు తెలుస్తుంది.

## నిబంధనలు పాటించని వ్యాపారులు..

మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా డెమెస్టిక్' గ్యాస్ సిలిండర్ల దందా కమర్షియల్గా సాగుతోంది. గృహావసరాలకు వినియోగించే(డొమెస్టిక్) సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యాపారం ప్రధానంగా మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో జోరుగా నడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లలో, ఫాస్ట్ఫుడ్, టిఫిన్ సెంటర్లలో ఇంటి సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండడంతో పాటు కొంత మంది ఏజెన్సీదారులకు తెరచాటున ఇదొక వ్యాపారంగా మారిపోయింది. అయితే డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా నిరంతరంగా తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు చేయడం మానేశారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న అపవాదు ను మూటగట్టుకుంటున్నారు. హోటళ్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, ఇతర వ్యాపారాలకు కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ నిబంధనలున్నాయి. అయితే చాలామట్టుకు వ్యాపారులు నిబంధనలను పాటించడం లేదు. ఎందుకంటే 19 కిలోలు గల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,460. అదే గృహావసరాలకు వినియోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 14.6 కిలోలు ఉండి.. దాని విలువ రూ.750నుంచి రూ.800వరకు ఉంటుంది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం రూ.500రూపాయలకే సిలిండర్ అందించడంతో ఈ లెక్కన కమర్షియల్ సిలిండర్ కు వెచ్చించే డబ్బులతో రెండు డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేయొచ్చు. పైగా గ్యాస్ కూడా ఎక్కువ వస్తుంది. సబ్సిడీ పడుతుంది. అన్న ఆశతో అనేక హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు డొమెస్టిక్ గ్యాస్ ను వినియోగించడానికి మచ్చిక చేసుకుని డొమెస్టిక్ సిలిండర్లను కొనుగోలు చేస్తున్నారు. ఇటు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు కూడా ఒక్కో సిలిండర్ పై రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తూ.. దందాను జోరుగా నడిపిస్తున్నారు.



## పక్క దారి పడుతున్న సబ్సిడీ గ్యాస్:

పేదలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే 'డొమెస్టిక్ ' సిలిండర్లను యథేచ్ఛగా కొందరు వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారు. దీనిని ఓ దందాగా మార్చేసి దండుకుంటున్నారు. పేదల సిలిండర్ల మార్పిడి తంతును నిర్వహిస్తున్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల్లో ఒక్కో సిలిండర్ పై అదనంగా వసూలు చేస్తూ.. సబ్సిడీ గ్యాస్ ను పక్కదారి పట్టిస్తూ అక్రమ దందా సాగిస్తున్నాయి. దమ్ముంటే కాసుకోండి.. పట్టుకోండి అన్నట్లు అధికారులకు సవాల్ విసురుతున్నట్లుగా మారుతోంది ఈ గ్యాస్ దందా పరిస్థితి. మండల కేంద్రంలో 'డొమెస్టిక్ ' గ్యాస్ సిలిండర్ల దందా 'కమర్షియల్ 'గా సాగుతోంది. ఈ వ్యాపారం ప్రధానంగా మండలాంలో జోరుగా నడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో ఇంటి సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు ఏజెన్సీదారులకు తెరచాటున వ్యాపారవరంగా మారింది. అధికంగా సిలిండర్లు వినియోగించే హోటల్, ఫాస్ట్ఫుడ్ సెంటర్లపై అధికారుల తనిఖీల ఊసే లేదు.

## గ్యాస్ వ్యాపారుల మాయాజాలం:

మణుగూరు పట్టణంతోపాటు వివిధ గ్రామాలలో హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు ఇతర వ్యాపారాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. గ్యాస్ సిలిండర్ల వినియోగం అధికం. హోటల్ ను బట్టి కొన్నింటికి వారంలో ఐదు నుండి పది సిలిండర్లు పడతాయి. మరికొన్నింట్లో నెలకు 10 నుండి 20 వరకు వినియోగిస్తున్నారు. ఒక కమర్షియల్ సిలిండర్ పై వెళ్లదీయడం సాధ్యం కాని పని. గ్యాస్ వినియోగం ఎక్కువగా ఉండడంతో కమర్షియల్ సిలిండర్లు కాకుండా కాకుండా డొమెస్టిస్ సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ , సివిల్ సప్లై అధికారులు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేయట్లేదని, సబ్సిడీ గ్యాస్ ను పక్కదారి పట్టిస్తున్న కొన్ని గ్యాస్ ఏజెన్సీల బాధ్యులపై చర్యలు తీసుకోవట్లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## అక్రమాల మాటున కాసుల వర్షం..

సబ్ డివిజన్ పరిధిలోని గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా జోరుగా సాగుతోంది. పట్టణాలు, పల్లెల నుంచి సిలిండర్లు నల్ల బజారుకు తరలుతున్నాయి. గృహావసరాలకు ఉపయోగించే రాయితీ సిలిండర్లను వ్యాపారం కోసం వినియోగిస్తున్నారు. పట్టణాల్లో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు తదితరాల్లో గృహావసారాలకు వినియోగించే సిలిండర్లను వాడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులు దందాను కొనసాగిస్తున్నారు. పేదలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే 'డొమెస్టిక్' సిలిండర్లను యథేచ్ఛగా కొందరు వ్యాపార అవసరాలకు వినియోగి స్తున్నారు. దీనిని ఓ దందాగా మార్చేసి కొన్ని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమంగా దండుకుంటున్నారు. పేదల సిలిండ ర్ల మార్పిడి తంతును అక్రమంగా నిర్వ హిస్తున్నారు. ఇక కొన్ని గ్యాస్ ఏజెన్సీల్లో ఒక్కో సిలిండర్ పై అదనంగా డబ్బులు వసూలు చేస్తూ సబ్సిడీ గ్యాస్ ను పక్కదారిపట్టిస్తూ అక్రమ దందాసాగిస్తున్నాయి. మణుగూరు పట్టణంలో విచ్చలవిడిగా సబ్సిడీ గ్యాస్ అక్రమ దందానడుస్తోంది. నిబంధనలకు విరు ద్ధంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో గృహ అవసరాలకు వినియో గించే సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు కొందరు ఏజెన్సీదారు లకు తెర చాటున ఇదొక వ్యాపారంగా మారిందని అంటున్నారు. అధి కంగా సిలిండర్లు వినియోగించే ప్రధాన తనిఖీలు నిర్వహించి చేతులు దులపుకుంటున్నారనే విమర్శలున్నాయి. అక్రమార్కులు రాయితీ గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు చోట్ల గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల అండతో వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందనే విమర్శలు ఉన్నాయి.. గ్యాస్ వినియోగం ఎక్కువ కావడంతో కమర్షియల్ సిలిండర్లు కాకుండా డొమెస్టిస్ సిలండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టడంతో పాటు కమర్షియల్ గ్యాస్ వినియోగం పెరగేలా చూడడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పక్కదారి పట్టకుండా చూడవచ్చని పలువురు అంటున్నారు.

## తుకంలోనూ.. మోసాలే..

ఇంటింటా సరఫరా చేసే వంటగ్యాస్ సిలిండరు బరువు తగ్గుతోంది. ఇంధనం (గ్యాస్) నిర్ణీత పరిమాణంలో ఉండడంలేదని, తూకంలో తక్కువగా వస్తోందని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పంపిణీలో కూడా మాయాజాలం నడుస్తోందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కనీసం రెండు నెలల పాటు వంటకు గ్యాస్ సరిపోయేదని, ప్రస్తుతం ఆరు వారాల్లోనే సిలిండర్ ఖాళీ అవుతోందని వాపోతున్నారు. సాధారణంగా గృహావసరాలకు పంపిణీ చేసే గ్యాస్ సిలిండర్ 14.2 కిలోల బరువుంటుంది. ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులున్న కుటుంబానికి రెండు నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలమే వస్తుంది. రెండు మూడు నెలలుగా సిలిండరు రెండు నెలలకు ముందే ఖాళీ అవుతోందని గృహస్థులు చెబుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే కంపెనీ నుంచి వచ్చిన ఇంధనాన్నే తాము సరఫరా చేస్తున్నామంటూ డీలర్లు భూకాయిస్తున్నారని వినియోదారులు స ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు కేంద్రంగా సాగుతున్న సబ్బిడీ సిలిండర్ల దందాపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై కొరడా ఝులిపించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొమరారం గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ మండల రాము లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నెరవేర్చే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ చేయడంతో బిఆర్ఎస్ పార్టీ నేతల నోర్లు మూగబోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులి సైదులు, ఆరేం కిరణ్, మాజీ సర్పంచులు పద్మ, స్వాతి, శారద, కాంగ్రెస్ మండల నాయకులు ఎట్టి హరికృష్ణ, సువర్ణపాక సత్యనారాయణ, బానోతు రాంబాబు, ఊరకొండ ధనుంజయ్, జానీ బాబా, కాకటి భార్గవ్, రమేష్, నిట్ట అశోక్, బండి ఆనంద రావు, సతీష్, వాంకుడోత్ శ్రీను, కాకాటి రమేష్, దండోగుల శివ, బాబా, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

